

# ఫిర్ మిలేంగే

ఎంత సేపట్నుంచో ఎదురుచూస్తున్న మనస్సులో ఆరాటంలాగ సముద్రంలో కెరటాల హోరు సందడి చేస్తున్నప్పుడు, అడపాతడపా నిస్పృహలతో నిండే ఆ మనస్సులో భావోద్రేకంలాగ సముద్రం మీద సాయంత్రం పలబడి పోతున్నప్పుడు – ఎంత సేపట్నుంచో ఎంతో యిష్టమైన తన భర్త వేణుకోసం ఆ సముద్రం పక్క డాబా మీద కి వాలిన కొబ్బరి చెట్టు ఆకులు తుంపుతూ గంట నుంచీ నిరీక్షిస్తున్న రాధ మనస్సు ఆరాటంతో పోరాటం సాగిస్తూ, సాయంత్రపు భావాలతో సొమ్మసిల్లి పోతోంది.

అయినా ఇంకా వేణు రాలేదు. చెంపలమీద చెదిరిపడే ముంగురుల్ని ఇరవయ్యోసారి సవరించుకుంది. అయినా ఇంకా వేణు రాలేదు. ప్రతి సాయంత్రం అలా ఇరవైసార్లు ముంగురుల్ని సవరించుకొనే సరికల్లా సరిగ్గా వేణు ఇంటికి వచ్చేవాడు. కానీ ఎంచేతనే ఈ రోజు రాలేదు. సరిగ్గా ఇవాల్టికి పెళ్ళయి సంవత్సరమైంది. తను పెళ్ళి రోజులా వున్నమిలా, పండుగలా గడపాలనుకొంది. కానీ వేణు రాలేదు. పిడుగుల వర్షం పడినా రోజూ సాయంత్రం అయిదయ్యే సరికల్లా మల్లెపువ్వుల చెండుతో మధురంగా నవ్వుతూ ఇంట్లోకి అడుగుపెట్టే వేణు ఎంచేతనో ఇవాళ ఇంకా రాలేదు.

మల్లెపువ్వులతో మనిషి ఎంత దగ్గరై పోయాడు. తొలి పరిచయంలో మల్లె పువ్వులు బాగుంటాయి – అన్నాడు.

తర్వాత మీ జడలో మల్లెపువ్వులు బాగుంటాయి – అన్నాడు. తర్వాత మల్లెలు ధరించి మీరా పువ్వులకే అందాన్నిచ్చారు – అన్నాడు. తర్వాత మల్లె పువ్వులు పెట్టుకుంటే మీరు అందంగా వుంటారు – అన్నాడు. ఆ తర్వాత మా ఇంట్లో మల్లెఅంటుంది, మీకురోజూ పువ్వులు తెచ్చి పెడతాను – అన్నాడు. పువ్వుల్ని తెస్తూ, మీదకి నవ్వుల్ని విసిరేవాడు. క్రమంగా, మల్లె పువ్వుల మీది మనసు వేణు నవ్వుల మీదికి పోయింది. తర్వాత వేణు మీదికి పోయింది. ఇప్పుడు – తనకి మల్లెలెంత ప్రాణమో, వేణు అంత ప్రాణాధికమైపోయాడు.



క్రమంగా రాధ ఆలోచనల్లో సాయంత్రం సన్నబడుతున్నకొద్దీ రాధకి సాయంత్రం మీద ఇష్టంకూడా సన్నబడింది. చీకటి పడగానే రాధ భయపడింది. కోపం వచ్చింది. ఉడుకుమోతనం వచ్చింది. ఏడుపు వచ్చింది. అయినా ఇంకా వేణు రాలేదు.

చివరికి రాధ నిరీక్షణలో రకరకాల భావాలన్నీ పోయి కోపం ఒక్కటే మిగిలింది. అలా రాధ వేణుకోసం సాయంత్రం నాలుగున్నర నుండి రాత్రి తొమ్మిదిన్నరదాకా ఎదురు చూసింది. ఇక చూడదనుకున్నాక వేణు ఇంటికి వచ్చాడు.

డాబా దిగివచ్చి రాధ తలుపు తీసింది. గదిచివరగావున్న రేడియో టేబులు దగ్గరికి వెళ్ళి దానిమీద మోచేయి ఆనించి నేలవేపు చూస్తూ నిలబడింది. తను అనుకొన్నట్లుగా వేణు మల్లెపువ్వులుతీసి తన జడలో తురుమలేదు. కాబట్టి కోపం చూపిస్తూ విదిలించుకొనే అవకాశం లేకపోయిందే అని ఇంకా కోపం వచ్చింది. క్షణంపిసిగి ఓరకంటతో చూసింది. లోపలికి వచ్చిన వేణుముఖంలో చిరునవ్వులేదు. చేతిలో [illegible]ండూ లేదు. ఇంకొంచెం కోపంతో లోపలికి నడిచి మౌనంగా భోజనం అమర్చింది. వేణుకూడా మౌనంగా భోంచేశాడు. కనీసం "కోపం వచ్చిందా రాధా!" అనైనా లాలనగా అడుగుతాడనుకొంది. కానీ భర్త నోటినుండి మాటా రాలేదు. అన్నాళ్ళ ప్రేమ తర్వాత, ఇన్నాళ్ళ – పెళ్ళి తర్వాత రాధకి భర్తమీద మొదటిసారిగా అంత కోపం వచ్చింది. ఇంక వేణుతో మాట్లాడకూడదనుకొంది రాధ.

భోజనాలయ్యాక పని పూర్తి చేసుకుని డాబామీదకి వెళ్ళి ఇందాక ఎదురుచూసిన చోటే పిట్టగోడ నానుకుని నిలబడింది. కాసేపటికి వేణు కూడా డాబా మీదికి వచ్చాడు. అతను గోడవారే నడిచి తనకి దూరంగా ఆగి సముద్రం వేపు చూస్తున్నాడు. రాధ అతన్నలా కాస్సేపు చూశాక–తన వేణుశూన్యంలోకి దేన్నో పోగొట్టుకున్నట్టుచూడ్డం కనబడిందామెకి. అనవసరంగా కోపం వచ్చిందేమో ననుకొంది. ఇవాళ వేణు కేదో జరిగి వుంటుంది. లేకపోతే తన కోపానికి అలా మౌనం వహిస్తాడా? తన్ను లాలించడూ! తన్నంతగా ప్రేమించేడు వేణు. ఏ కారణమూ లేకుండా ఎందుకలా మాటలుమానేస్తాడు! కారణమేదో వుంది. అందుకు సాక్ష్యంగా వేణు ముఖంలో బాధ నీడలా కనబడుతూనే వుంది– అనుకుంటూ రాధ మెల్లిగా వేణు దగ్గరికి నడిచింది.

"ఏం అలా వున్నారు?"

"ఊఁ?"

"ఏం జరిగింది? ఇవాళ అదోలా వున్నారు."

వేణు మునీశ్వరుడిలా చిరునవ్వు చిలికాడు.

"ఏమీలేదు రాధా! ఇవాళ ఆలస్యం చేశాను. నీకు కోపం వచ్చింది. ఎలా పోగొట్టాలా అని ఆలోచిస్తున్నాను. ఇప్పుడు నీ కోపం పోయింది. ఇక పరవాలేదు."

"అదా సంగతి! అయితే నా కోపం పోలేదు" కథల్లో భార్యలా గోముగా అంది.

వేణు దాచిన మల్లెపూలుతీసి రాధ జడలో సుతారంగా తురిమాడు. తల్లో పువ్వుల్లా ఆమె పలువరస మెరిసింది. వాళ్ళిద్దరిమధ్య కాస్సేపు నిశ్శబ్దం నిలిచింది.

అంతలో వేణు హఠాత్తుగా సినిమాలో నాగేశ్వరరావులా గంభీరంగా మాట్లాడాడు–

"నువ్వు దేవతవి రాధా! దేవతవి. ఎందుకో తెలుసా? దేవతలకి కోపం రాదుట."

"పొగుడుతున్నారా?"

"కాదు రాధా! నీ ప్రేమలో దైవత్వం వుంది. అందుకే నేనిన్నెప్పుడు దేవతలా మల్లెల్లో పూజించాను."

"మీకీ రోజు కవిత్వం బాగా వస్తోందే!"

"రాధా! నవ్వు లాటకాదు. నేచెప్పేది నిజం. నువ్వు నా దేవతవి–" వేణు రాధని సగం దగ్గరికి తీసుకున్నాడు. రాధకి సీరియల్ సగం చదివి ఆపేసినట్టుంది.

"రాధా! దేవతని పూజచేశాక భక్తుడు ఏం చేస్తాడు?"

"ఏం చేస్తాడు – వరం కోరుకుంటాడు."

"అయితే నేనూ కోరుకుంటాను."

"ఏమిటి?"

"వరం"


"కోరుకోండి" రాధ మాటలూ నవ్వులూ కలిశాయి.

"మనం విడిపోదాం రాధా!" రాధ నవ్వుల్ని మాటల్ని మరుగు పరచాయి. తేరుకున్నాక అంది– "ఇవాళ మనం కలిసిన రోజు. తమాషాకైనా అలా అంటే వూరుకొనేది లేదు. మరేదైనా వరం కోరుకోండి."

"తమాషా కాదు రాధా! నిజంగానే – మనం విడిపోదాం."

రాధకి మాట మాటూరాలేదు. నవ్వూ రాలేదు. ఏ భావమూ రాలేదు.

"నిజం రాధా! మనం విడిపోదాం."




## జెమినీ వారి

గొప్ప హాస్యరస సాంఘిక చిత్రం

# భలే కోడళ్లు

కథ, ర్శకత్వం.. కె. బాలచందర్

మాటలు.. భమిడి ాటి రాధాకృష్ణ · పాటలు.. సి. నారాయణ రెడ్డి..

సంగీతం.. ఎం. ఎస్. విశ్వనాథన్

సంప్రదించండి : ఆంధ్ర & సీడెడ్ : న యుగ ఫిలింస్.

నైజాం : జెమిని పిక్చ ) సర్క్యూట్ ప్రైవేట్ లిమిటెడ్, సికింద్రాబాద్.

ఈసారి ఆమె భర్త ముఖాన్ని చూసింది. అతను ఆమాటల్ని వేళాకోళం కోసం చెప్పినట్టులేదు. అతని ముఖంలో గాంభీర్యం, మాటల్లో స్థయిర్యం ఆమెని వివశని చేశాయి. అందుకామె భర్త చేతినుండి విడిపోలేదు. మెడచుట్టూ చేతులువేసి అతన్ని పెనవేసుకొంది వెల్లుబికిన దుఃఖంతో– "నా కెప్పుడూ నిజాలు చెప్పకండి! అబద్ధాలే చెప్పండి అవెంతో తియ్యగా వుంటాయి" అని బావురుమంది. అప్పుడు రాధకి భర్త చేసిన ఆలస్యంలో అంతర్యాలీలగా తోచినట్లయింది. ప్రయత్నం లేకుండ ఇద్దరూ చేతుల్లోంచి విడిపోయారు.

జీవితంలో మొదటిసారిగా ఇద్దరికీ ఒకేసారి వెన్నెల విసుగనిపించింది. ఇద్దరికీ ఒకేసారి సముద్రం కన్నీటి చెరువులా కనబడింది.

"నేనంటే మీకు ఇష్టం పోయిందా?" రాధ ప్రశ్నలో వూహించని ఆశాభంగం వుంది.

"లేదు రాధా! నేను నిన్ను ప్రేమించాను. ఇష్టం లేనివాళ్ళతో కలిసి బ్రతకాని ప్రేమ అనరు – దురదృష్టవశాత్తూ నిన్ను నేను పరిధులుదాటి ప్రేమించాను ఇప్పుడు నీకన్యాయం చెయ్యలేక మనం విడిపోవడం మంచిదని పిస్తోంది."

ఆమె తలెత్తి చూసింది. కన్నీళ్ళలో ఆమె కనుపాపలు ఎండిపోతున్న నీటిలో చేపల్లా అటూఇటూ రెపరెపలాడాయి. "నేను నేరం చెయ్యలేదు. మిమ్మల్ని ప్రేమించాను. నా కెందుకీ శిక్ష?"

"లేదు రాధా! ప్రేమించడమంటే నేరం కాదు. ఎదుటివాళ్ళ సుఖం కోరడం – నేను నీ సుఖాన్ని కోరుతున్నాను."

"అయితే నన్నెందుకూ దూరం చేస్తున్నారు?" సూటిగా, అమాయికంగా అడిగింది.

"చెయ్యడం కాదు రాధా! కోరుకుంటున్నాను. నన్ను కారణం అడక్కు."

"అవును. అడగాల్సిన కారణం కాదిది. మీ తప్పు కాదిది" ఆమెలో క్షణం అనుమానం, అసూయ – అంతలోనే అనురాగం – "అయినా మీరేం చేసినా మా కోసం భరించి సహించగలిగే సిద్ధంగా వున్నాను. కానీ నన్ను మాత్రం కాదనకండి."

"రాధా! నా కోసం ఏమైనా చేస్తావా?"

"ఊఁ" లో వుద్వేగం—

"మనం విడిపోయి, నువ్వుమరో పెళ్ళి చేసుకుని సుఖంగా..."

"ఇక ఆపండి. నా క్కావలసింది భర్త కాదు. మీరు, మీరు లేక పోయాక నాకీ జీవితం అక్కర్లేదు—"

"అక్కర్లేనప్పుడు పారేయడానికి జీవితం ఆట వస్తువు కాదు."

"అలాగే భార్య కూడా అనుకోరేం?–" క్షణంఆగింది. అంది– "ఆమె ఎవరో తెల్సుకోవచ్చా?" అతను తల తిప్పాడు, "నాకిప్పుడు అబద్ధాలు అక్కర్లేదు. నిజమొక్కటే కావాలి."



అతని కనుబొమ్మలు కదిలాయి. ఆ కదలికలోంచి నిశ్చితాభిప్రాయం పుట్టింది– "రాధా నన్ను వివరాలు అడగొద్దు, నే చెప్పేది ఒక్కటే– నువ్వంటే నా కిష్టం పోయింది."

"ఆఁ!" రాధకి చివరి వాక్యం బాణంలా తగిలింది. భయంతో రెక్క తెగిన పక్షిలా రెపరెపలాడింది. 'నిజం!' అంది. ఆ మాటలోఆశ్చర్యం, అవమానం, బాధ అన్నీ కూడగట్టుకొని ధ్వనించాయి. "నన్ను మోసం చేశారు."

"లేదు. ఉద్దేశం మారింది. నీకు నీ సుఖం, నా సుఖం కావలిస్తే ఈ ఒక్క సహాయం చెయ్యి, మనం విడిపోదాం."

తర్వాత చాలా సేపు మాట్లాడుకోలేదు కొంతసేపటికి వేణు, రాధ భుజాన్ని పట్టుకొని తనవైపుకు తిప్పుకున్నాడు. ఆమె మౌనంగా ఏడుస్తోంది. అతను కళ్లు తుడిచాడు. ఆమె కాదనలేదు. అతనేం చేసినా ఆమె కాదనదు. ఆమె కాదన్నదల్లా ఒక్కటే – విడిపోవడం. క్షణం ఆలోచించింది. ఆమెక్కావలసింది భర్త సుఖమే అనిపించింది. కలిసి బ్రతికినప్పటి ప్రేమలో ఎడబాటు కంటే, విడిపోయినప్పటి ఎడబాటులో ప్రేమ శాశ్వతంగా కనిపించింది. అంచేత ఆమె భర్త కోరికని కాదనదల్చుకోవాలనుకోలేదు. ఎవరు చేశారో తెలియని పాపానికి దేవుడు ఒక శాపస్వరూపాన్ని చేసి తనగా సృష్టించాడని ఆ క్షణంలో రాధ అనుకొంది. బాధతో కూడిన అంగీకారంతో అతన్ని చూసింది. అప్పుడు వేణు మాట్లాడాడు— "నువ్వు దేవతవి రాధా! ఇలాంటి వరంయిచ్చిన భార్య దేవతకాక మరేమవుతుంది! నా కిప్పుడు చాలా సంతోషంగా వుంది. రాధా! మనం యిలా సంతోషంగానే స్నేహితుల్లా విడిపోదాం" అతను ఆగి అన్నాడు. "యిదే మనకి చివ్వరి పండుగ రోజు రాధా! నాకిప్పుడు మన తొలిరాత్రి జ్ఞాపకానికి వస్తోంది–ఇలాగే అప్పుడు నీ భుజాల మీద నా చేతులు – యిలాగే, అప్పుడు నీ చెంపలమీద వెన్నెల – రాధా! ఈ ఒక్క రాత్రీ అప్పటి లాగే అన్నీ మరచిపోదాం. మనం కలిసిన క్షణాల్నే విడిపోయేటప్పుడుకూడాపంచుకుందాం" అంతా ఆమెకు సినిమాలా వుంది.

వేణు కదిలాడు. రాధ ఉన్మత్తలా భర్త ననుసరించింది.

* * *

వాళ్ళు విడిపోయాక రెండేళ్ళు గడిచాయి.

రోజులాగే ఆవాళకూడా చీకటి పడింది.

స్టేషన్లో రైలు బైల్దేరబోతోంది. చేతిలో చిన్న బాగ్ తో కంగారుగా పరిగెత్తుకుంటూ వచ్చి ఒక ఫస్టుక్లాస్ కంపార్టుమెంటులోకి జొరబడ్డాడు వేణు. బండి కదిలిన రెండు క్షణాలకి మెల్లగా స్తిమితపడి కూర్చున్నాడు.

ప్రయత్నానికిలొంగని లక్ష్యంలా రైలు ప్లాట్ ఫారం వదిలింది. దీపాలు వెనక్కు జరి

గాయి. చీకటిని చీలుస్తూ రైలు ముందుకి లంఘిస్తోంది.

కంపార్టుమెంటులో దీపం వెలగలేదు. తడుముకుంటూ లేచి స్విచ్ వేశాడు.

"అరె! మీరున్నారా? దీపం లేక పోతే యిందులో నేనొక్కణ్నే ప్రయాణం చెయ్యాలేమోననుకున్నాడు. ఎదుటి సీట్లో తల్లినీ, పాపనీ చూశాక అన్నాడు. కూర్చున్నాక చూశాడు. 'అరె! రాధ!' ఆమె తలెత్తి చూసింది. వేణు సంతోషంగా అన్నాడు– 'బలేవిచిత్రంగాకలిసేం.'

'కాదు – విచిత్రంగా విడిపోయాం.'

వేణు తప్పు చేసినట్టు బాధపడ్డాడు. అయినా ముఖంలో ఆ భావాన్ని దాచకోడానికి ప్రయత్నించాడు. పక్కనున్న పాపనితీసుకుని ముద్దాడాడు. అడిగాడు

"పెళ్ళి చేసుకున్నావా?"

"ఓ! సాక్ష్యం మీ చేతిలో వుందిగా–" కసిగా అంది. అతనిలో బాధ నీడగా నైనా కనబడనందుకు ఆశాభంగం కలిగింది.

పాపని రాధకిస్తూ అడిగాడు– 'వి... ఆయన బావున్నారా?"

"నిక్షేపంలా ఉన్నారు."

"ఏమిటి పేరు?"

"బుజ్జి"

వేణుకి గట్టిగానవ్వొచ్చింది– "పాప దికాదు, మీ ఆయన పేరు."

"వేణు"

"అంటే?" అతని నవ్వాగి పోయింది.

"మీరే" ఆమె నవ్వింది.

"అయితే నువ్వ మళ్ళా పెళ్ళి చేసుకోలేదూ," హతాశుడై అన్నాడు.

'లేద్దు. నేను ఆడదాన్ని!'.

"అయితే – ఈ పాప?–" ఒక్కసారిగా పాపని చేతుల్లోకి తీసుకుని ముద్దు పెట్టుకున్నాడు.

"మన పాపే – మనం స్నేహితులుగా వి[illegible]—"

"రాధా!" అతను రెపరెప లాడాడు.

"ఇన్నాళ్ళూ ఒంటరిగా వున్నావా!"

"లేదు. కూడా పాపవుంది. పాపం కూడా వుంది. ఆ మధ్య జనం మధ్య పతితలా బతకలేక చద్దామనుకున్నాను. కానీ చావడానిక్కూడా చేత కావా[illegible] నాకు లేదు. ఇప్పుడు పా[illegible] బెజవాడలో అనాధ శరణాలయంలో చేర్పించడానికి వెళ్తేరాను" చాలా మామూలుగా చెప్పింది.



"చాలు రాధా! ఇంక చాలు." అతని నరాల్లో భయంకరమైన భావాలు పరవళ్ళు తొక్కాయి.

ఆమె చాలించలేదు– "ఏమిటలా చిక్కిపోయారు? మీ ఆవిడ పుట్టింటికి వెళ్ళిందా?"

"మళ్ళీ పెళ్ళి చేసుకోడానికి కాదు రాధా నిన్ను కాదన్నది" అతని గొంతు వణికింది.

"నిజం!" రాధ రెండవసారి నిజానికి తట్టుకోలేక పోయింది వేణు మరి తన్నెందుకు కాదన్నాడు? ఎందుకలా విడిగా వుండి పోయాడు? వేణు మనస్తత్వం రాధకి పజిల్‌లా కనబడింది. వెంటనే వేణు పలికాడు— "నన్ను క్షమించు రాధా! పొరపాటు చేశాను" చీకట్లోకి చూస్తూ చెప్పాడు." అప్పట్లో నాకు గుండె జబ్బువుందనీ, ఆ రెన్నెల్లకంటే బ్రతకడం కష్టమనీ మన డాకరు నా స్నేహితుడొకడితో అంటుండగా విన్నాను. వినగానే రెన్నెల్ల తర్వాత అందమైన నీ బ్రతుకు అమంగళంగా అయిపోతుందని భయపడ్డాను. నీ సుఖం కోసం బెంగ పెట్టుకున్నాను. నీ కుంకుమ కాపా[illegible]లనుకున్నాను కానీ యిలాంటి దుస్థితి తెచ్చిపెడతానను కోలేదు. తీరా అడిగితే ఆ గుండె జబ్బు మన డాకరుకే ఉందట. ఆయనే చెప్పాడు. నాకే జబ్బూలేదు. అనవసరంగా అపోహపడి తొందరపడ్డాను"

అతనికళ్ళల్లో తొందరపాటు కదుల్తోంది, "రాధా! మరోసారి వరం అడుగుతాను. కాదనకు. తెల్లారగానే – రేపే – బెజవాడలో నేనూ దిగుతాను. దుర్గగుడిలో మళ్ళీ పెళ్ళి చేసుకుందాం – మనం మళ్ళీ కలిసిపోదాం రాధా! నేనొంటిగా బ్రతకలేను – నువ్వు లేకుండా –" దీవిలో మిగిలిన ఏకైక మానవుడిలా మాట్లాడాడు. అతని కళ్ళల్లో యిప్పుడు నీరుంది. ఆమె సహించలేక పోయింది. లేచి అతనిపక్క నేకూర్చుంది. భుజం మీద చెయ్యివేసి అనునయంగా "ఛ! వూరుకోండి! మనం కలిసే వుందాం" అంది. అతని కళ్ళల్లో కన్నీళ్ళిప్పుడు ఆనంద భాష్పాలయ్యాయి.

* * *

తెల్లారకట్ట చలిగాలికి చీర కొంగు రాబోయే సుఖ సమయానికి సిగ్నల్‌లా, ఎగిరి ఆమె చెంపలకి తగుల్తోంది. రాత్రంతా నిద్రలేని రాధ తియ్యటి ఆలోచనల్లో ప్రయాణం చేసింది. పక్కన పాప, ఎదురుగా వేణు నిద్రోతున్నారు.

రైలు కూసింది.

దూరంగా – వెలిగే దీపాలు – దగ్గర కొస్తున్నాయి – త్వరగా వస్తే బాగుణ్ను!

గడిచిన గడియల్లో, యుగాల్లో గడిచాయి, ముందు ఘడియలు యుగాలైతే బాగుణ్ను!

రాధ మధురమైన ఆలోచనల్ని అదుపులోకి తెచ్చుకుంటూ, పాప నెత్తుకుని లేచింది.

వేణు గుండెలమీద రెండు చేతులూ వేసికొని పాపలా నిద్ర పోతున్నాడు. పిలిచింది "లేవండి!" చెయ్యివేసి కదిలించింది. కాని వేణు ఎంతకీ లేవలేదు. చదిగాలి ఘనీభవించినట్టుంది.

ఇక కా సిగ్నల్ యివ్వలేదట్టుంది. దీపాలకి వతలే రైలు దీనంగా ఆగిపోయింది.

□□□